క్లుప్తంగా

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



శాయంపేట : మండలంలోని తహరాపూర్ శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. వేద పండితులు, రుత్వికులు కాసుల చంద్రశేఖర్‌శాస్త్రీ, గోపి కృష్ణశర్మ, నారాయణదత్తుశర్మ, నాగరాజుశర్మ, రాఘవేంద్రశర్మ వేదమంత్రోచ్ఛరణల నడుమ ధ్వజస్తంభం ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పురుషోత్తంరెడ్డి, నాయకులు మహేందర్, రాజేందర్, భిక్షపతి, రవీందర్, ప్రతాపరెడ్డి, సదానందం, సునీల్, ఆదిరెడ్డి, రామ్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న డేటా ఎంట్రీ



శాయంపేట : ప్రభుత్వం ఇంటింటి సర్వే ద్వారా చేపట్టిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో, గ్రామ పంచాయతీ కార్యాలయంలో, విట్స్ కళాశాలలో సర్వేలో సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయిస్తున్నారు.

ఉచిత వైద్యశిబిరం



శాయంపేట : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం అపోలో రీచ్ ఎస్ఎస్ఆర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన 300 మందికి డాక్టర్ జావిద్ వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బీపీ, షుగర్, ఈసీజీ తదితర వైద్యపరీక్షలు నిర్వహించారు. జనరల్ మేనేజర్ సుమన్‌రావు, వైద్యసిబ్బంది అజయ్, స్వాతి, సోనా, శ్రీలక్ష్మి, కుమార్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన కోగిల తిరుపతి తల్లి ఎల్లమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి బుధవారం ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మండల యూత్ అధ్యక్షుడు మారేపల్లి మోహన్, నాయకులు నందం, అమ్మ అశోక్, శ్రవణ్‌కుమార్, రాజేందర్, కిష్టయ్య, రమేశ్, కరణ్‌బాబు పాల్గొన్నారు.

'మార్నేని'కి శుభాకాంక్షలు

ఆత్మకూరు : టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు జన్మదినం సందర్భంగా బుధవారం ఆయన స్వగృహంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఏరుకొండ రవీందర్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బొకే అందించి, శాలువాతో సన్మానించారు. రాష్ట్ర నాయకుడు సంపత్‌కుమార్, మండల నాయకులు చందర్ ఉన్నారు.

పెద్దకుమారుడిపై తండ్రి, చిన్నకుమారుడి దాడి

ఆత్మకూరు : కుటుంబ కలహాల నేపథ్యంలో తండ్రి, చిన్నకుమారుడు పెద్దకుమారుడిపై దాడికి దిగారు. ఈ సంఘటన మండలంలోని గూడెప్పాడ్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడెప్పాడ్‌కు చెందిన పెండ్యాల రాజు ఈనెల 25వ తేదీన రాత్రి ఇంట్లో ఉండగా తండ్రి సాంబరెడ్డి అతడిని దూషించాడు. రాజు స్పందించకపోవడంతో చిన్న కుమారుడు సునీల్‌రెడ్డికి ఫోన్ చేయగా అక్కడికి చేరుకొని ఇద్దరు కలిసి రాజుపై దాడి చేశారు. ఛాతిపై పిడిగుద్దులు కురిపియడంతో అరుపులకు స్థానికులు చేరుకున్నారు. దీంతో వారిద్దరు సాంబరెడ్డిని వదిలేసి వెళ్లిపోయారు. గతంలో కూడా తనపై తండ్రి గొడ్డలితో దాడి చేశాడని, తరుచూ దాడికి పాల్పడుతున్నారని, తనపై హత్యాయత్నం చేశారంటూ బుధవారం స్థానిక పోలీస్‌లకు బాధితుడు రాజు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సంతోష్ తెలిపారు.

గ్రామ కమిటీల ఎన్నిక

వేలేరు : మండలంలోని పీచర, మద్దెలగూడెం గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు మనోజ్‌కుమార్ తెలిపారు. పీచర గ్రామశాఖ అధ్యక్షుడిగా కొయ్యడ రాకేష్, ఉపాధ్యక్షుడిగా చింతల నగేష్, ప్రధానకార్యదర్శిగా కల్యాణ్, కార్యదర్శిగా భానుప్రసాద్, అధికార ప్రతినిధిగా ఎల్లయ్య, మద్దెలగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఉడుగుల హరీష్, ఉపాధ్యక్షులుగా శంకర్, శివకృష్ణ, వీనిత్, ప్రధాన కార్యదర్శిగా రాజు, కార్యదర్శిగా అర్జున్, అధికారప్రతినిధిగా గిరిప్రసాద్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కంది సాగు.. లాభాలు బాగు

- అంతరపంటగా రైతుల ఎంపిక
- ఆశాజనకంగా మారిన పంట
- ఆసక్తి చూపుతున్న అన్నదాతలు



వల్బాపూర్ శివారులో సాగుచేసిన కందిపంట

ఎల్కతుర్తి : మండలంలోని రైతులు అంతరపంట సాగుపై దృష్టి సారిస్తున్నారు. వివిధ గ్రామాల్లో సాగుచేసిన పత్తిపంటలో అంతరపంటగా కంది సాగు చేస్తున్నారు. ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వలన పత్తిపంటకు తెగుళ్లు సోకి కొంత మేరకు నష్టం వాటిల్లినప్పటికీ అంతరపంటగా వేసిన కంది ప్రస్తుతం ఆశాజనకంగా మారింది. కంది చెట్లు ఏపుగా పెరిగి పూత నుంచి పిందె దశకు చేరుకుంటున్నాయి. మరికొన్ని చోట్ల ఆలస్యంగా సాగుచేసిన కందిపంట ఇప్పుడిప్పుడే పూత దశకు చేరుకుంటుంది. అధికారుల సూచన మేరకు ఖరీఫ్ ఆరంభంలోనే కురిసిన తొలకరి జల్లులకు దుక్కులు దున్ని పత్తిపంటతో పాటు అంతరపంటగా కందిని సాగు చేశారు.

40 ఎకరాల్లో కంది సాగు..

మండలంలో మొత్తం 19 గ్రామ పంచాయతీలకు మరో 3 అనుబంధ గ్రామాలు ఉన్నాయి. వీటికి గాను 20.100 ఎకరాలు సాగు విస్తీర్ణం ఉంది. ఇందులో 40 ఎకరాలు కంది, 15,300 ఎకరాలు వరి, 3,890 ఎకరాలు పత్తి, మిగతావి ఇతర పంటలు సాగుచేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. అయితే సీజన్ మొదట్లో అధికారులు పత్తిపంటలో అంతరపంటలు సాగు చేసుకోవాలని సూచించడంతో రైతులు కందిపంట సాగుకు మొగ్గు చూపారు. ప్రస్తుతం కందిపంట ఏపుగా పెరిగి అక్కడక్కడ పూత దశ నుంచి కాత దశకు చేరుకున్నాయి. ఎల్కతుర్తి మండలంలోని ఏడు గ్రామాలు పూర్తిగా మెట్ట ప్రాంతంలో ఉండడంతో రైతులు పత్తిపంటకే అధిక ప్రాధాన్యత ఇచ్చారు. కాగా ఖరీఫ్‌లో సాగుచేసిన పత్తిపంటతో పాటు అంతరపంటంగా కంది సాగు చేశారు. తిమ్మాపూర్, సూరారం, చింతలపల్లి, దామెర, గోపాల్‌పూర్ గ్రామాల్లో అక్కడక్కడ ప్రత్యేకంగా కంది సాగు చేశారు. ఈ ఏడాది ఆశించిన దానికంటే ఎక్కువగానే వర్షపాతం నమోదు అవడం



పత్తిలో అంతరపంటగా సాగుచేసిన కంది

వలన అంతరపంటగా సాగుచేసిన కందిపంట ప్రస్తుతం ఆశాజనకంగా మారింది. దీంతో రైతులు ఆనంద పడుతున్నారు. చీడపీడల నివారణకు మందులను పిచుకారీ చేస్తున్నారు.

అంతరపంట ఆశాజనంకంగా ఉంది



పత్తిలో అంతర్‌పంటగా కందిపంట సాగు చేశాం. ఏపుగా పెరిగిన కంది ప్రస్తుతం పూత నుంచి కాత దశకు చేరుకుంది. గత నెలలో కురిసిన భారీ వర్షాల వలన పత్తిపంటలో కొంత నష్టం వాటిల్లింది. అయినా అంతర్‌పంటగా కందిని సాగు చేయడంతో ఆశాజనంగా ఉంది.

\- శనిగరం లావణ్య, మహిళా రైతు

మంచి ఆదాయం వస్తుంది



నాకున్న రెండున్నర ఎకరాల్లో పత్తిపంటను సాగు చేశాను. పత్తిలో అంతర్‌పంటగా కందిని సాగు చేశాను. అంతర్‌పంటలతో అధిక దిగుబడితో పాటు ఆదాయం పొందవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు సూచించగా కంది సాగు చేశాం. లాభాల బాటల్లో ఉండనిపిస్తోంది.

\- అమృత, మహిళా రైతు, చింతలపల్లి

పురుగు నివారణకు చర్యలు



కందిలో మారుకా రెక్కల పురుగు ఆశించనుంది. ఇది పూత దశలో ఆశించి పూతను, పిందలను కలిపి గూడు చేసుకొని మొక్కలకు హాని కలిగిస్తుంది. దీని వలన కాయ, పూత, పింద మొత్తం నష్టపోయే ప్రమాదం ఉంటుంది. దీని నివారణకు రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలి.

\- రాజ్‌కుమార్, ఏఓ, ఎల్కతుర్తి

యువత సన్మార్గంలో పయనించాలి

- ఏసీపీ కిశోర్‌కుమార్



మాట్లాడుతున్న ఏసీపీ కిశోర్‌కుమార్

దామెర : యువత సన్మార్గంలో పయనించాలని ఏసీపీ కిశోర్‌కుమార్ సూచించారు. మండలంలోని పులుకుర్తిలో గల తెలుగు బాప్టిస్టు చర్చిలో యూత్ ఫెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ హాజరై మాట్లాడారు. ఏసుక్రీస్తు బోధనలు అనుసరిస్తూ భక్తిభావం పెంపొందించుకోవాలని అన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. చెడు స్నేహానికి దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదవుకుని ఉన్నతస్థానాల్లో స్థిరపడాలని ఆయన సూచించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సమావేశానికి స్థానిక సంఘం కాపరి రెవరెండ్ మారేపల్లి జాన్సన్ అధ్యక్షతన వహించగా.. ఎస్సై కొంక అశోక్, మాజీ ఉపసర్పంచ్ మెంతుల రాజు, ప్రసంగీకులు డేవిడ్, సంఘం పెద్దలు గోవిందు ఆనంద్, గోవిందు అర్జున్, దయాకర్, సుగుణాకర్, సుధాకర్, రమేశ్, యూత్ సభ్యులు రాకేష్, సేవాగ్, సిద్ధార్థ, చంటి, మహిపాల్, సుధీర్, ప్రమోద్ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

- డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ఆత్మకూరు : భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి అన్నారు. భారత రాజ్యాంగ వార్షికోత్సవం సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికను చదువుతూ విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ.. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం అందిస్తూ రూపొందించిన రాజ్యాంగాన్ని దేశ పౌరులందరూ గౌరవించాలని అన్నారు. పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పిస్తూ సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లు పొందుపరిచి వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేడ్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని అన్నారు. కానీ నేటి పాలకులు రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులను అణచివేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చిరంజీవి, నాయకులు లక్ష్మీతేజ, శ్రీకాంత్, రాజేష్, అనిల్, నవీన్, చంటి శివ, మహేందర్ పాల్గొన్నారు.

మత్తుతో జీవితం చిత్తు : ఎంపీడీఓ



మాట్లాడుతున్న ఎంపీడీఓ ఆంజనేయులు

పరకాల : మత్తు పదార్థాలకు బానిసైతే జీవితం నాశనం అవుతుందని ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, ఎస్సై శివకృష్ణ అన్నారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మాదక ద్రవ్యాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్ అధ్యక్షతన వహించగా ఎంపీడీఓ ఆంజనేయులు, ఎస్సై శివకృష్ణ హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో చదవాలని అన్నారు. మంచి అలవాట్లు, మంచి స్నేహాన్ని మాత్రమే కొనసాగించాలని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చదువుకునే వయస్సులో పెడదారి పట్టొద్దని అన్నారు. మున్సిపల్ కమిషనర్ సుష్మ, ఎక్సైజ్ ఎస్సై సులోచన, మెడికల్ అధికారి స్వాతి, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి సర్దార్, కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ మెంబర్ పద్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న కేజీబీవీ ఉపాధ్యాయినులు

ఆత్మకూరు : కేజీబీవీల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు, నాన్ టీచింగ్ సిబ్బందికి కనీస టైం స్కేల్ మంజూరు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కేజీబీవీ సిబ్బందికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, నైట్ వాచ్‌మెన్‌ను, కేర్ టేకర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులను బోధనేతన పనులకు వినియోగించుకోవద్దని అన్నారు. కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్‌లు మంజూరు చేయాలని అన్నారు. డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ, కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ చాంపియన్స్‌లో 'ఎంజేపీ' ప్రతిభ



దామెర : మండలంలోని ఒగ్లాపూర్ సమీపంలో గల మహాత్మా జ్యోతిబాపూలే బాలుర పాఠశాల (సంగెం)కు చెందిన విద్యార్థులు అథ్లెటిక్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ యాదగిరి బుధవారం తెలిపారు. మంగళవారం జేఎన్ఎస్‌లో నిర్వహించిన వరంగల్, హనుమకొండ జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్స్-2024లో పాఠశాలకు చెందిన విద్యార్థులు 8 ప్రథమస్థానం, 13 ద్వితీయస్థానం, 9 తృతీయ స్థానాల్లో బహుమతులు సాంధించినట్లు ఆయన పేర్కొన్నారు. బహుమతులు పొందిన వారిలో గౌతమ్, మణిదీప్, సుశాంత్, హర్షిత్, సిద్ధార్థ, రాకేష్, వర్షిత్, నందు, వరుణ్‌తేజ్, శ్రీవర్ధన్, అక్షిత్, సుజిత్‌ను ప్రిన్సిపల్ యాదగిరి, ఉపాధ్యాయులు అశోక్, రేణుక, రజిత, పీఈటీ శ్రీకాంత్, శ్రీనాథ్‌తో పాటు పలువురు అభినందించారు.

ర్యాంకులే లక్ష్యంగా చదవాలి

- సీడబ్ల్యూసీ సభ్యుడు దామోదర్



మాట్లాడుతున్న దామోదర్

ఎల్కతుర్తి : ర్యాంకులు సాధించడమే లక్ష్యంగా పెట్టుకుని విద్యార్థులు పట్టుదలతో చదవాలని సైకాలజిస్ట్, హనుమకొండ సీడబ్ల్యూసీ సభ్యుడు కజాంపురం దామోదర్ అన్నారు. మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో సీనియర్ సిటిజన్, ఓరుగల్లు కన్జ్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు పాఠశాల దశనుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని అన్నారు. విద్య ఉన్నతమైన మార్గమని, విద్యార్థులందరూ విద్యపై ఏకాగ్రత వహించాలని అన్నారు. విద్యతో పాటు ఉత్తమ వ్యక్తిత్వానికి మూలమైన సంస్కారం, సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హేమలత, మార్క రవీందర్, ఎంఈఓ సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే వ్యాసరచన పోటీలు

- ఎంఈఓ ఆనందం



ఐనవోలు : మాట్లాడుతున్న ఎంఈఓ ఆనందం



పరకాల : విజేతలను అభినందిస్తున్న ఎంఈఓ రమాదేవి, ప్రధానోపాధ్యాయులు

ఐనవోలు : విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకే వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ పులి ఆనందం తెలిపారు. ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పునరుత్పాదక ఇందన వనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువులో పోటీతత్వాన్ని అలవరుచుకుని నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని అన్నారు. ప్రథమస్థానం సాధించిన పంథిని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని వర్ష, ఐనవోలు కేజీబీవీ విద్యార్థిని శరణ్యను ఎంఈఓతో పాటు కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు, జిల్లా స్థాయి పోటీల ఆర్గనైజర్ మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు సమ్మయ్య, అశోక్‌కుమార్, సరళ, వివిధ పాఠశాలల గైడ్ ఉపాధ్యాయులు, సీఆర్పీ రాజ్‌కుమార్, విద్యార్థులు అభినందించారు.

పరకాల : ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాటశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. పట్టణానికి చెందిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాటశాల విద్యార్థిని శ్రీశృత ప్రథమ బహుమతి గెలుచుకోగా, ఆత్మకూరు టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌కు చెందిన విద్యార్థిని ప్రణతి ద్వితీయ బహుమతి గెలుచుకుంది. విజేతలను పరకాల ఎంఈఓ రమాదేవి, ప్రధానోపాధ్యాయులు మధు, గౌస్‌పాషా అభినందించారు. న్యాయనిర్ణేతలు స్వామి, రవీందర్, సీఆర్పీ రఘుబాబు పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో ప్రతిభ

వేలేరు : ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రెన్యూవబుల్ ఎనర్జీ సోర్సెస్ అనే అంశంపై ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం వ్యాసరచరన పోటీలను నిర్వహించగా ఎర్రబెల్లి పాఠశాల విద్యార్థి భూక్య సాయికిరణ్ ప్రతిభ కనబరిచి మొదటిస్థానంలో నిలిచినట్లు ఎంఈఓ చంద్రమౌళి తెలిపారు. రెండవ స్థానంలో మల్లికుదుర్ల విద్యార్థి అజయ్, మూడోస్థానంలో సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల విద్యార్థి నీతూ ఎంపికై నట్లు తెలిపారు. గురువారం హనుమకొండలో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. హెచ్ఎం రాజన్న తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



ఐనవోలు : భోజనాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ రమేశ్ రాథోడ్



ధర్మసాగర్ : వంటలను పరిశీలిస్తున్న తహసీల్దార్



శాయంపేట : బియ్యం పరిశీలిస్తున్నతహసీల్దార్

ఐనవోలు : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆర్డీఓ రమేశ్ రాథోడ్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతన్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. వంట గదిని, వంట సరుకులు, బియ్యం నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్నం, కూరల నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని విద్యార్థినులను అడిగితెలుసుకున్నారు. మెనూను కిచెన్‌హాల్‌లో కాకుండా సందర్శకులకు కనిపించేలా ఏర్పాటు చేయాలని ఇన్‌చార్జ్ ఎస్ఓ సత్యవాణిని ఆదేశించారు. చలిని తట్టుకునేందుకు సరిపడా దుప్పట్లు ఉన్నాయా, టాయిలెట్స్ సౌకర్యంగా ఉన్నాయా.. ఏమైనా ఇబ్బందులు పడుతున్నారా అని విద్యార్థినులను అడుగగా చలిలో చల్లని నీళ్లతో ఉదయమే స్నానం చేయడం ఇబ్బందిగా ఉందని చెప్పారు. కేజీబీవీ ఉన్నతాధికారులకు సమస్యను తెలియజేసి పరిష్కరింపజేయాలని ఎస్ఓకు సూచించారు. అనంతరం మల్లికార్జునస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట తహసీల్దార్ విక్రమ్‌కుమార్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

శాయంపేట : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలను బుధవారం ఆయన పరిశీలించారు. పాఠశాలలోని వంట గది, స్నానాలు చేసే ప్రదేశం, విద్యార్థులకు రోజు అందించే భోజనాన్ని పరిశీలించారు. రాత్రి సమయంలో పాఠశాల గ్రౌండ్ అంతా చీకటిగా ఉంటుందని, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు తహసీల్దార్‌ను కోరారు.

ధర్మసాగర్ : ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ విద్యార్థులకు భోజనం వడ్డించాలని తహసీల్దార్ సదానందం సూచించారు. మండల కేంద్రంలోని బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని, కూరలు, వంటగదులు, బియ్యం, నీటి వసతి తదితర సదుపాయాలను పరిశీలించారు. ఎంఈఓ రాంధన్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మురళి, ధర్మప్రకాశ్, ఆర్ఐ కిరణ్ పాల్గొన్నారు.

వేలేరు : పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు మధ్యాహ్న భోజనంపై జాగ్రత్తలు పాటించాలని తహసీల్దార్ హెచ్.కోమి, ఎంపీడీఓ లక్ష్మీప్రసన్న ఆదేశించారు. బుధవారం ఎంఈఓ చంద్రమౌళి ఆధ్వర్యంలో హెచ్ఎంలకు, అంగన్‌వాడీ టీచర్లకు మధ్యాహ్న భోజనంపై అవగాహన కల్పించారు. కాంప్లెక్స్ హెచ్ఎంలు రాజన్న, శ్రీదేవి, ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్, కేజీబీవీ ఎస్ఓ స్రవంతి పాల్గొన్నారు.

దామెర : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి అన్నారు. మండలంలోని ల్యాదెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు.

ఆరు గ్యారంటీలపై కళాప్రదర్శన



పాటలు పాడుతున్న కళాకారులు

నడికూడ : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంతో పాటు ధర్మారం, కంఠాత్మకూరు గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక సారిధి కళాకారులు కళాప్రదర్శన చేపట్టారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీలపై పాటలు పాడుతూ చైతన్యపరిచారు. టీమ్ లీడర్ సుధాకర్, శనిగరం బాబ్జి, పుల్ల వెంకటస్వామి, శారద, ప్రియాంక, రహీం, రాణి, ముషం యాగానంద, విజయేందర్, జయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెండోరోజూ దుర్గాదేవి ప్రతిష్ఠాపన పూజలు



పూజలు చేస్తున్న అర్చకులు

వేలేరు : మండలంలోని షోడాషపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గాదేవి ఆలయం, విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు రెండోరోజు కొనసాగాయి. ఉదయం మూర్తికుంభస్థాపన, చతుస్థానార్చన, అగ్నిప్రతిష్ఠాపన, క్షీరాధివాసం, కర్మాంగస్నపనం, అదివాసహోమం, పూర్ణాహుతి, శ్రీలక్ష్మి, భూలక్ష్మి శిలా విగ్రహ పునఃప్రతిష్ఠాపన, సాయంత్రం ధాన్యాది, ఫల, పుష్ప, శయ్యాధివాసం, పూర్ణాహుతిని చేశారు. గురువారం దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

అయ్యప్ప మాలధారుల ప్రత్యేక పూజలు



శాయంపేట : మండల కేంద్రంలోని మత్స్య గిరిస్వామి ఆలయ ప్రాంగణంలోని గణపతి ఆలయంలో బుధవారం అయ్యప్ప స్వామికి, వినాయకుడికి ఆలయ అర్చకుడు ఆరుట్ల కృష్ణమాచార్యులు వేదమంత్రోచ్ఛరణల నడుమ పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి, అయ్యప్ప మాలధారులు రమేశ్, సదానందం, శ్రీధర్‌రెడ్డి, కిషన్, ప్రశాంత్, శ్రీకాంత్, అఖిల్‌చంద్రతో పాటు తదితరులు పాల్గొన్నారు.